31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 24 ఏప్రిల్ 2026 పేజీలు : 8

### డంపింగ్ యార్డ్ రద్దు పై..

## కదం తొక్కుతున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

- పోతిరెడ్డి పేట నుంచి పాదయాత్ర ప్రారంభించిన ఎమ్మెల్యే
- తగ్గేదేలే అంటున్న కౌశిక్



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 23:** హుజురాబాద్ మండలం సిరిసపల్లి సమీపంలో ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ రద్దు చేసే వరకు పోరాటం ఆపేది లేదని, కచ్చితంగా ప్రభుత్వం దాన్ని రద్దు చేయాల్సిందే అని, అవసరమైతే ప్రాణత్యాగానికి కూడా సిద్ధమని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆయన మండలంలోని పోతిరెడ్డి పేట ఎల్లమ్మ గుడి నుండి హుజురాబాద్ వరకు -2లో

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి



**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

చురకలు ప్రతినిధి, జగిత్యాల ఏప్రిల్ 23 : విద్యార్థులకు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న వెల్ఫేర్ వీక్ సందర్భంగా జగిత్యాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాలను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి సందరి ంచారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఉదయం అల్పాహారాన్ని పరిశీలించి, భోజన నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న ఆహారం నాణ్యత, రుచిపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. భోజనం సమయానికి అందుతున్నదా అనే అంశాన్ని కూడా పరిశీలించారు. డైట్ మెను, వంటగది పరిశుభ్రత, నీటి వినియోగం, నిల్వ విధానాలు, కిచెన్ షెడ్ నిర్వహణపై ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా వెల్ఫేర్ వీక్ నిర్వహణ ద్వారా ప్రజా ప్రభుత్వం సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నదని తెలిపారు. సంక్షేమ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు. పిల్లల ఆరోగ్యం దృష్ట్యా పోషకాహారం సమృద్ధిగా అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. పరిశుభ్రత ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ ప్రతి విద్యార్థికి సమయానికి అల్పాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ విద్యాసంస్థల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తు బలపడుతుందని పేర్కొన్నారు. కళాశాలల్లో ఎలాంటి -2లో



### మొక్కజొన్న కొనుగోళ్ల జాప్యంపై

## ఎమ్మెల్యే సంజయ్ ఆగ్రహం

- కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి
- మార్కెట్ యార్డులో సరిపడా సదుపాయాలు లేవు
- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (23) :** మొక్కజోన్న కొనుగోళ్ల జప్యం పై ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.మార్కెట్ యార్డులో సరిపడా సదుపాయాలు లేవని రైతులకు ఇక్కట్లు లేకుండా విక్రయాలు చేసిన దాన్యం వెంటనే చరలించాలన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలోని మెక్కజోన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి కొనుగోళ్లలో జాప్యంపై అధికారులపై మండిపడ్డారు.మార్కెట్ యార్డు నిండా పంట చేరి స్థలం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ విషయమై మార్కెడ్ డీఎంతో ఫోన్లో మాట్లాడి, తక్షణమే కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఆదేశించారు. మార్కెట్ లో సరిపడా స్థలం లేకపోవడం వల్ల ఇప్పటికే నిల్వలో ఉన్న మక్కలను కొనుగోలు చేయడంలో ఆలస్యం జరుగుతోందని, కొనుగోలు -2లో

### కాంగ్రెస్‌కు భారీ షాక్

## భారాసకు జీవన్ రెడ్డి జాక్‌పాట్!

### అనుభవజ్ఞుడి చేరికతో భారాసకు కొత్త అవకాశాలు

**రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ జర్నలిస్ట్ :** జగిత్యాల రాజకీయాల్లో తాజాగా చోటుచేసుకున్న కీలక పరిణామం మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి భారత రాష్ట్ర సమితి (భారాస)లో చేరిక. ఇది కేవలం వ్యక్తిగత రాజకీయ మార్పు మాత్రమే కాకుండా, తెలంగాణ రాజకీయ సమీకరణాల్లో ఒక కొత్త దిశను సూచించే పరిణామంగా విశ్లేషకులు భావిస్తున్నారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి బలమైన స్థంభంగా నిలిచిన జీవన్ రెడ్డి వంటి అనుభవజ్ఞుడు తన రాజకీయ ప్రస్థానంలో కొత్త మలుపు



తీసుకోవడం, ప్రస్తుత రాజకీయ సమీకరణాల్లో వ్యూహాత్మక పునర్ వ్యవస్థీకరణకు సంకేతంగా పరిగణించవచ్చు. ఈ పరిణామం వల్ల భారాసకు కలిగే ప్రయోజనాలు, కాంగ్రెస్‌పై పడే ప్రభావం, అలాగే జీవన్ రెడ్డి భవిష్యత్తు రాజకీయ దిశపై సమగ్ర విశ్లేషణ అవసరం.జీవన్ రెడ్డి రాజకీయ ప్రస్థానం గ్రామస్థాయి కార్యకర్తగా ప్రారంభమై, రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగిన ప్రయాణం. జగిత్యాల, ధర్మపురి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆయనకు ఉన్న వ్యక్తిగత ఆధారం, కేడర్‌తో ఉన్న అనుబంధం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. రైతు సమస్యలు, సాగునీటి ప్రాజెక్టులు, ప్రాంతీయ అసమానతలపై ఆయన -2లో

## కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు

- కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఏప్రిల్ 23 :** టీఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే తప్ప, తాలు పేరుతో క్వింటాలకు నాలుగు నుండి ఐదు కిలోల ధాన్యం కోత విధించేవారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం గొల్లపల్లి మండలం చందోలి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలు దోపిడీకి గురయ్యాయని అన్నారు. చివరకు రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే క్వింటాలుకు నాలుగు నుంచి ఐదు కిలోలు తరుగు, తప్ప, తాలు పేరుతో కోతలు విధించేవారని మంత్రి అన్నారు. 2023 లో ఏర్పాడిన ప్రజా ప్రభుత్వంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ఇలాంటి కోతలు లేకుండా కొనుగోలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని మంత్రి సూచించారు. రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన వైశ్యసంఘ నాయకులు

**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 23 :** తెలంగాణ ప్రభుత్వం వాసవిమాత జయంతిని అధికారం నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం పట్టణ ఆర్యవైశ్య సంఘ నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి,ఎమ్మెల్యే డా.సంజయ్ను శాలువతో సన్మానించి వాసవిమాత చిత్రపటాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు నవీన్,నాయకులు గట్టు సతీష్, మాజీ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి బోడ్ల జగదీష్, కోశాధికారి శ్రీనివాస్, ఆలయ చైర్మెన్ రాజేందర్, చంద్రకాంత్, సతీష్, కోటగిరి సంజయ్, చందు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల గడి బురుజుల స్థలాల దీక్షకు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మద్దతు

**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్ 23 :** తరతరాల చరిత్రకు ఆనవాళ్లుగా నిలిచిన కోరుట్ల గడి బురుజుల స్థలాలను కాపాడుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ పిలుపునిచ్చారు.పాత మున్సిపల్ కార్యాలయం వద్ద కొనసాగుతున్న నిరసన దీక్షలో గురువారం ఆయన పాల్గొని దీక్షకు పూర్తి మద్దతు ప్రకటించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గడి బురుజుల భూములపై విధించిన పిఎల్టీలను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తమ పార్టీకి చెందిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఈ అంశాన్ని అజెండాగా తీసుకుని పిఎల్టీల రద్దుకు కృషి చేస్తారని తెలిపారు ఇతర కౌన్సిలర్లు కూడా మద్దతు ఇస్తే, కౌన్సిల్‌లోనే ఈ సమస్యకు పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు గడి బురుజుల భూములు ప్రజల సామూహిక ఆస్తి అని వాటిపై ఎలాంటి అక్రమాలు సహించబోమని స్పష్టం చేశారు ఎవరు అక్రమాలకు పాల్పడినా సహించబోమని హెచ్చరించారు.

## అంజన్నను దర్శించుకున్న బల్మూరి వెంకట్

**చురకలు విలేకరి, మల్యాల, ఏప్రిల్ 23 :** జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు అంజన్న ఆలయాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ బలుమురి వెంకట్ నర్సింగరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు వేదోక్త స్వస్తి స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ప్రధాన అర్చకులు రామకృష్ణ, ఉపప్రధాన అర్చకులు చిరంజీవి వేదోక్త ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి, ఎమ్మెల్సీకి శాలువా కప్పి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ సూపరింటెండెంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ తూము శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నాణ్యమైన ఆహారం అందించాలి

**మొదటి పేజీ తరువాయి...** లోపాలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని, విద్యార్థులకు ఉత్తమ వసతులు అందించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా వారికి అందించే అల్పాహారం నాణ్యంగా, పోషకాహార ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని తెలిపారు. వంటశాలల్లో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని, నాణ్యమైన పదార్థాలతో ఆహారం సిద్ధం చేయాలని సూచించారు. సంక్షేమ పాఠశాలల్లో మెనూ సమర్థవంతంగా అమలు కావాలని, విద్యార్థులకు సురక్షితమైన మరియు శుభ్రమైన వాతావరణంలో అల్పాహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా సంక్షేమ అధికారి కె. రాజ్ కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దినేష్, జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి, తహసీల్దార్, ఎంపిడివో, మండల విద్యాధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోళ్ల జాప్యంపై ...

**మొదటి పేజీ తరువాయి...** కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం ఇంచు స్థలం కూడా లేకపోవడం వల్ల రైతులు తమ పంటను విక్రయించలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఇప్పటికే కొంతమంది రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరలకు తమ పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. వర్షాలు పడితే రైతులకు మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.వరి కొనుగోలుకు కూడా మార్కెట్‌లో సరిపడా సదుపాయాలు లేవని, రైతులకు ఆశ చూపించి చివరికి వెన్నుపోటు పొడుస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు.రైతుబంధు సకాలంలో అందడం లేదని, యూరియా కొరత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పడిందని,గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతుబంధు సకాలంలో అందించడమే కాకుండా, ఎరువుల కొరత లేకుండా చూసుకున్నారని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రలేచి వెంటనే కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతులకు న్యాయం చేయాలన్నారు.

# కాంగ్రెస్‌కు భారీ షాక్...

**మొదటి పేజీ తరువాయి...**చేసిన పోరాటం వల్ల గ్రామీణ వర్గాల్లో ఆయనకు విశ్వసనీయత పెరిగింది. ఈ నేపథ్యం ఆయనను కేవలం ఒక రాజకీయ నాయకుడిగానే కాకుండా, స్థానిక సమస్యలను అర్థం చేసుకునే నాయకుడిగా నిలబెట్టింది. అలాంటి నాయకుడు భారాసలో చేరడం ఆ పార్టీకి స్థానిక స్థాయిలో బలం చేకూర్చే అంశంగా మారుతుంది.భారాస ప్రస్తుతం అధికారాన్ని కోల్పోయిన తర్వాత పునర్వ్యవస్థీకరణ దిశగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో అనుభవజ్ఞులైన నాయకులను పార్టీలో చేర్చుకోవడం ద్వారా సామాజిక, రాజకీయ ఆధారాన్ని విస్తరించుకోవాలని వ్యూహం అవలంబిస్తోంది. ఉత్తర తెలంగాణలో, ముఖ్యంగా జగిత్యాల, కరీంనగర్ ప్రాంతాల్లో తిరిగి పట్టు సాధించాలంటే స్థానికంగా ప్రభావవంతమైన నాయకత్వం అవసరం. ఈ కోణంలో జీవన్ రెడ్డి చేరిక భారాసకు వ్యూహాత్మక బలం. గత అన్నివిధాల ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే, కొన్ని నియోజకవర్గాల్లో ఓటు శాతం తేడాలు చాలా స్వల్పంగా ఉండటం గమనార్హం. అలాంటి పరిస్థితుల్లో వ్యక్తిగత ఓటు బ్యాంక్ ఉన్న నాయకుడి చేరిక పార్టీకి అదనపు లాభాన్ని అందించగలదు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన బలమైన సీనియర్ నాయకత్వం భారాసలో పరిమితంగానే ఉందన్న అభిప్రాయం ఉంది. ఈ ఖాళీని భర్తీ చేసే అవకాశంగా జీవన్ రెడ్డి చేరికను చూడవచ్చు. తెలంగాణ రాజకీయాల్లో సామాజిక వర్గాల ప్రాతినిధ్యం కీలక పాత్ర పోషిస్తుంది. ప్రతి ప్రధాన వర్గానికి ప్రతినిధ్యం కల్పించడం ద్వారా పార్టీలు తమ ఓటు బ్యాంకును స్థిరపరచు కుంటాయి. ఈ నేపథ్యంలో జీవన్ రెడ్డి చేరిక ద్వారా ఆ వర్గానికి చెందిన ఓటర్లను ఆకర్షించే అవకాశాలు పెరుగుతాయి. ఇది వర్గ రాజకీయాల్లో సమతౌల్యం సాధించేందుకు భారాసకు సహాయ పడుతుంది.ఇక కాంగ్రెస్ పార్టీపై ఈ పరిణామం ప్రభావం కూడా గణనీయమే. ఒక సీనియర్ నాయకుడు పార్టీని వీడటం కేవలం ఓ వ్యక్తి నష్టం మాత్రమే కాదు, కేడర్‌లో విశ్వాస సంక్షోభానికి దారితీసే అవకాశం ఉంది. ముఖ్యంగా జగిత్యాల, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో కాంగ్రెస్‌కు ఇది ఒక వెనుకడుగు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ బలంగా నిలిచిన ప్రాంతాల్లో ఈ మార్పు ప్రభావం చూపే అవకాశముంది. కేడర్‌లో నిరుత్సాహం, నాయకత్వంపై సందేహాలు పెరిగే అవకాశం ఉండటంతో పార్టీకి సవాళ్లు ఎదురవుతాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ తన సంస్థాగత బలాన్ని తిరిగి సమీకరించు కోవాల్సిన అవసరం మరింత పెరుగుతుంది.జీవన్ రెడ్డి వ్యక్తిగత రాజకీయ భవిష్యత్తు విషయానికి వస్తే, ఈ నిర్ణయం ఒక వ్యూహాత్మక మార్పు అని చెప్పవచ్చు. కాంగ్రెస్‌లో తగిన ప్రాధాన్యం లభించలేదన్న భావన, భవిష్యత్ అవకాశాలపై అనిశ్చితి ఆయనను ఈ మార్పుకు ప్రేరేపించి ఉండవచ్చు. భారాసలో ఆయనకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్థాయి బాధ్యతలు కేసీఆర్ కట్టబెట్టారు. పార్టీ పునర్నిర్మాణ దశలో ఉన్నందున అనుభవజ్ఞులైన నాయకులకు కీలక బాధ్యతలు అప్పగించడం సహజం. ఈ క్రమంలో జీవన్ రెడ్డి పాత్ర ప్రాధాన్యం పొందే అవకాశం ఉంది.అయితే ఈ మార్పు సవాళ్లను కూడా తీసుకువస్తుంది. భారాసలో ఇప్పటికే ఆ ప్రాంతంలో బలమైన నాయకత్వం ఉంది. కొప్పుల ఈశ్వర్, రాజేశం గౌడ్, ఎలగందుల రమణ, విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే సంజయ్, మాజీ జెడ్పీ చైర్మన్ దావ వసంత వంటి నాయకులు స్థానికంగా పట్టు సాధించారు. ఈ నేపథ్యంలో కొత్తగా చేరిన జీవన్ రెడ్డి వారితో సమన్వయం సాధించడం అత్యంత కీలకం. స్థానిక స్థాయి నాయకత్వంలో సమతౌల్యం పాటిస్తూ, కేడర్‌ను కలుపుకొని ముందుకు సాగగలిగితేనే ఆయన తన స్థానాన్ని బలపరచు కోగలరు. ఒకవేళ అంతర్గత విభేదాలు పెరిగితే అది ఆయనకే కాకుండా పార్టీకి కూడా ప్రతికూలంగా మారే ప్రమాదం ఉంది.ప్రజల దృష్టిలో ఈ మార్పు ఎలా స్వీకరించ బడుతుందన్నది కూడా ముఖ్యమైన అంశం. రాజకీయాల్లో పార్టీ మార్పులు సాధారణమే అయినప్పటికీ, ప్రజలు నాయకుల నిర్ణయాలను విమర్శాత్మకంగా పరిశీలిస్తారు. సిద్ధాంత పరమైన స్థిరత్వం, ప్రజా ప్రయోజనాల పట్ల కట్టుబాటు వంటి అంశాలపై ప్రశ్నలు తలెత్తుతాయి. జీవన్ రెడ్డి తన నిర్ణయాన్ని ప్రజలకు సమర్థించు కోవాల్సిన అవసరం ఉంది. ఆయన గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవలు ఈ విషయంలో కొంతవరకు మద్దతు ఇవ్వగలవు. అయితే దీర్ఘకాలంలో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే తన పనితీరుతోనే నమ్మకం కల్పించాలి.భారాస దృష్టిలో ఈ చేరికను ఒక వ్యూహాత్మక అవకాశంగా మలచు కోవడం అత్యంత ముఖ్యం. కేవలం ఒక నాయకుడిని పార్టీలో చేర్చుకోవడం సరిపోదు; ఆయన ద్వారా కొత్త సామాజిక వర్గాలను ఆకర్షించడం, స్థానిక స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడం, కేడర్‌ను చైతన్య పరచడం వంటి అంశాల్లో స్పష్టమైన కార్యాచరణ అవసరం.ముఖ్యంగా రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, ప్రాంతాలవారీగా వ్యూహాలు రూపొందించుకోవాలి. జీవన్ రెడ్డి వంటి అనుభవజ్ఞుల పాత్ర ఈ క్రమంలో కీలకమవుతుంది. జీవన్ రెడ్డి భారాసలో చేరిక తెలంగాణ రాజకీయాల్లో ఒక ప్రాముఖ్యమైన మలుపు. ఇది తక్షణ రాజకీయ లాభాలకు మాత్రమే కాకుండా, దీర్ఘకాలిక రాజకీయ సమీకరణాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. భారాసకు ఇది పునరుత్థాన దిశలో ఒక అడుగు కాగా, కాంగ్రెస్‌కు ఇది ఒక హెచ్చరిక. జీవన్ రెడ్డి వ్యక్తిగతంగా ఈ మార్పును ఎంత సమర్థంగా వినియోగించు కుంటారన్నదే ఆయన భవిష్యత్తును నిర్ణయిస్తుంది. సమన్వయం, వ్యూహాత్మక ఆలోచన, ప్రజా అనుసంధానం ఈ మూడు అంశాలు ఆయన రాజకీయ ప్రస్థానాన్ని నిర్దేశించే కీలక కారకాలుగా నిలుస్తాయి. తెలంగాణ రాజకీయాల్లో మారుతున్న సమీకరణాల మధ్య, ఈ చేరిక ఒక పరీక్షగా కూడా భావించవచ్చు; ఫలితాలు రాబోయే కాలంలో స్పష్టమవుతాయి.

# డంపింగ్ యార్డ్ రద్దు పై..

**మొదటి పేజీ తరువాయి...** పాదయాత్రను ప్రారంభించారు. వందలాదిమంది కార్యకర్తలు వెంటరాగా.. ఉత్సాహంగా ఎమ్మెల్యే పోతిరెడ్డి పేట నుండి తన శ్రేణులతో కదిలారు. డప్పు చప్పులతో నృత్యాలతో పాదయాత్రను హోరెత్తించారు. డంపింగ్ యార్డ్ రద్దు చేయాలంటూ నినాదాలు చేస్తూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో పాదయాత్ర మార్మోగిపోయింది. మహిళలు మంగళహారతులతో కౌశిక్ రెడ్డికి స్వాగతం పలికారు. డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటానికి తాము అండగా ఉంటామంటూ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పోతిరెడ్డిపేట వెంకట్రావుపల్లి సిరిసపల్లి గణేష్ నగర్ తదితరచోట్ల ఆయన ప్రజలనుదేశించి మాట్లాడారు. ప్రభుత్వం ప్రైవేటు కంపెనీలతో కుమ్మక్కై డంపింగ్ యార్డ్ ను నిర్మిస్తోందని, ఇందులో ఉన్న రహస్యాన్ని బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేటు కంపెనీలు కాంగ్రెస్ నేతలకు డబ్బులు ఇస్తున్నాయని అందుకే ఇక్కడ డంపింగ్ యార్డ్ను ప్రతిపాదించారని ఆరోపించారు. ప్రజల ప్రాణాలు అంటే మీకు లెక్క లేదా? ప్రజలను పిల్లల్ని చంపుతారా? జంతువులను పక్షులను కూడా వదిలిపెట్టరా? మేమేం ఆ అన్యాయం చేసాము? మమ్మల్ని కాపాడే నాథుడే లేడా అని ఆయన ఉద్వేగంగా ప్రసంగించారు. డంపింగ్ యార్డ్ నిర్మాణం జరిగితే భయంకరమైన కాలుష్యం వస్తుంది.. ఇక్కడ శ్వాస పీల్చలేము.. ఇక్కడ నివసించలేము.. పచ్చని పొలాలు ఎడారిగా మారతాయి.. పశుపక్షాదులు ఇక్కడి నీళ్లు తాగితే చనిపోతాయి.. క్రిమి కీటకాలతో రోగాలతో ఈ ప్రాంతం వల్లకాడులా మారుతుంది.. ఇక్కడి ప్రజలను బలి చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోంది.. దీన్ని అందరూ ఐక్యతతో ఉద్యమించి అడ్డుకోవాలి అని ఆయన పిలుపునిచ్చారు. ఒకసారి డంపింగ్ యార్డ్ నిర్మాణం జరిగితే శాశ్వతంగా అది ఉంటుంది.. ప్రభుత్వం ప్రైవేటు కంపెనీకి 500 ఎకరాలు కట్టబెడుతోంది... ఇక హుజురాబాద్ ప్రతిష్ట మసకబారుతుంది. హుజరాబాద్ ను కాపాడే వారు ఎవరూ ఉండరు.. ఇక్కడి ప్రజలు ఏం అన్యాయం చేశారు అని కక్ష కట్టారు.. కోపం ఉంటే నాపై తీసుకోండి.. కేసులు పెట్టండి.. అవసరమైతే నన్ను ఉరి తీయండి.. కానీ డంపింగ్ యార్డ్ మాత్రం ఏర్పాటు చేయకండి అని ఆయన భావోద్వేగంతో ప్రసంగించారు. నెల రోజులకు పైగా ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో దీక్షలు చేస్తున్నారు.. అయినప్పటికీ కనీసం పట్టించుకోవడం లేదు.. కుల మతాలకు అతీతంగా ప్రజలంతా ఉద్యమిస్తున్నారు.. మండు టెండలో దీక్షలు చేస్తున్నారు.. అయినా ఈ ప్రభుత్వానికి కనికరం రావడం లేదు అని కౌశిక్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ జవహర్ నగర్ లో ఇలాగే డంపింగ్ యార్డ్ నిర్మిస్తే అక్కడ ప్రజలు రోగాల బారిన పడ్డారు. ఎన్నో ఇబ్బందులు అనుభవిస్తున్నారు.. ఈ ప్రభుత్వానికి ప్రజలు ముఖ్యం కాదు.. కమీషన్లే ముఖ్యమని తేలిపోయింది అని విమర్శించారు. ఇప్పటికే అసెంబ్లీలో డంపింగ్ యార్డ్ పై ప్రశ్నించాను.. ఒకరోజు దీక్ష చేశాను.. హుజురాబాద్ బందు కూడా విజయవంతం చేశాం.. కలెక్టర్ ను కలిసాను.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కలిశాను.. మంత్రులకు కూడా విజ్ఞప్తి చేశాను.. ఇకనైనా డంపింగ్ యార్డ్ ఆపండి.. లేకుంటే పోరాటం ఆపేది లేదు అని ఆయన స్పష్టం చేశారు. ఈ పాదయాత్రలో పెద్ద ఎత్తున ఆయా గ్రామాల ప్రజలు, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు ప్రాణవాయువు

**-మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 23 :** కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు ప్రాణవాయువు అని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు.గురువారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన కుట్రలకు హైకోర్టులో వెలువడిన తీర్పు చెంపపెట్టులా ఉందని ఈ తీర్పు యావత్ తెలంగాణ ప్రజలు, రైతన్నల విజయంగా భావించవచ్చన్నారు. కాళేశ్వరంప్రాజెక్ట్ కట్టకముందు ఏసంగి పంటకు నీరు లేక బీడు భూములు ఉండేవని కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టిన తర్వాత రెండు పంటలకు సరిపడే నీళ్లు ఇచ్చి లక్షల ఎకరాల భూమి సాగు చేశారన్నారు.తెలంగాణ రాష్ట్రం సాధించిన వ్యక్తి తెలంగాణ బాగు కోరుకునే వ్యక్తి కేసీఆర్, తెలంగాణను నాశనం చేయాలని,నిర్వీర్యం చేయాలనే ఆలోచన కేసీఆర్కు,బీఆర్ఎస్ పార్టీకి ఉండదన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు ఒక కల్పతరువు లాంటిది, తెలంగాణలో ప్రతిగుంటకు నిరంధించిన అపర భగీరథుడు కేసీఆర్ అని అన్నారు.బిఆర్ఎస్ హయాంలో రైతన్నలు మొగులుకు మొఖం పెట్టి చూడకుండా నార్లు పోసిన ఘనత కెసిఆర్ దన్నారు. కెసిఆర్ను బద్నాం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి రెండు పిల్లర్ లు కుంగుతే వాటిని మరమ్మత్తు చేయడం చేతకాక కాళేశ్వరం ప్రాజెక్టు పై చిల్లర ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ రెండున్నర సంవత్సరాలు కుంగిన పిల్లర్లు రిపేరు చేయకుండా రైతన్నలకు నీళ్లు ఇవ్వకుండా రైతులను మోసం చేశాన్నారు. చట్టాలపై తమకు గౌరవం ఉంది కాబట్టే వారు ఎప్పుడు పిలిచిన కూడా విచారణకు సహకరించి చివరకు కడిగిన ముత్యంలా కేసీఆర్ బయటకు వచ్చారన్నారు. హైకోర్టు తీర్పుతో కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని ప్రజలందరూ గమనిస్తు న్నారని కాంగ్రెస్ పార్టీకి త్వరలోనే తగిన బుద్ధి చెబుతారన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడుఅయిల్నేని వెంకటేశ్వర్ రావు,రూరల్ మండల అధ్యక్షుడు అయిల్నేని ఆనంద్ రావు, కౌన్సిలర్ లు అవారి శివ కేసరి బాబు, కోరుకంటి రాము, సామల్ల శేఖర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్, మాజీ పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆనంద్రావు, నాయకులు ఒడ్డి రామ్ మోహన్,కచ్చు హరీష్, గుండా మధు, ఎల్లా రాజన్న, హరీష్, శ్రీరాముల గంగాధర్,అనురాధ, కస్తూరి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**-కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**





**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఏప్రిల్ (23) :** కొనుగోలు కేంద్రలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ను గురువారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు.అనతరం మాట్లాడుతు రైతులకు ఎలాంటి కొనుగోల లో జాప్యం కలగకుండా చుసి గిట్టుబాటు దర అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వరప్రసాద్ ,మండల వ్యవసాయ శాఖ అధికారి అకు రాజ్ కుమార్,సర్పంచ్ బద్దం గోఫి,ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్, ఆర్ ఐ రేవంత్ రెడ్డి సహకారసంఘ పర్సన్ ఇంచార్జి మహమ్మద్ నిజాముద్దీన్, సంఘ కార్యదర్శి మంత్రి సతీష్, రైతులు నల్ల రమేష్ రెడ్డి,ఎలాల దశరథ్, జాలల పవన్,సుంకి శేఖర్,రెబ్బటి రాజేందర్, గుంటి దేవయ్య, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూర్య గ్లోబల్ స్కూల్లో వార్షికోత్సవ వేడుకలు




**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 23 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని సూర్య గ్లోబల్ పాఠశాలలో కలోత్సవ్ 2026 పేరుతో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన జానపద, శాస్త్రీయ, దేశభక్తి నృత్యాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. నరసింహా అవతారం, శివతాండవం, దాండియా నృత్యం, అమ్మ-నాన్న గొప్పతనాన్ని ప్రతిబింబించే నృత్యం, ఆర్మీ థీమ్తో చేసిన ప్రదర్శనలు, అలాగే విభిన్న పాత్రలతో కూడిన ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీధర్ రావు మాట్లాడుతూ, చిన్నారులు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తెలిపారు. విద్యతో పాటు క్రీడలు, హ్యాండ్రైటింగ్ స్కిల్స్, స్పీకింగ్ స్కిల్స్పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నామని చెప్పారు. ప్రతి పండుగను ఘనంగా నిర్వహిస్తూ విద్యార్థులలో సాంస్కృతిక విలువలను పెంపొందించడం పాఠశాల లక్ష్యమని వెల్లడించారు.ఇలాంటి కార్యక్రమాల విజయవంతానికి విద్యార్థుల తల్లిదండ్రులు అందించిన సహకారం ఎంతో గొప్పదని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ జోగినిపల్లి రమాదేవి, డైరెక్టర్లు హరి చరణ్ రావు, మౌనిక రావు, రజిత, హరిచరణ్ సుమన్ రావు తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడీ కేంద్రాలలో గ్రాడ్యుయేషన్ డే



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఏప్రిల్ (23) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూర్,తిమ్మపూర్, తిమ్మపూర్ తండ,యామాపూర్, వేములకుర్తి,బర్ధిపూర్,ములరాంపూర్,ఎర్దండి, కోమటికొండాపూర్,వర్షకొండ, డబ్బ,ఇబ్రహీంపట్నం,అమ్మకపేట్, ఎర్రాపూర్,కేశాపూర్,కోజన్ కోత్తూర్ గ్రామలోని అంగన్వాడి కేంద్రలలో గురువారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు.ఎల్కే జీ యూకే జీ పూర్తి చేసుకునీ ఒకటవ తరగతికి వెళ్లే విద్యర్థులకు ప్రీస్కూల్ సర్టిఫికెట్ ప్రోగ్రెస్ కార్డులు అందచేశారు.అంగన్వాడీ టీచర్లులు మాట్లాడుతూ చిన్న పిల్లలను ప్రవేట్ స్కూల్కి పంపకుండా అంగన్వాడీ కేంద్రాలకి పంపించాలని,అంగన్వాడీలో ఆటపాట కథల ద్వారా విద్య నేర్పుకుంటారని, వారి యొక్క మెదడు అభివృద్ధి చెందుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో అయా గ్రామల అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేటినుండి పాఠశాలలకు సెలవులు

**-విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డుల పంపిణి**






**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఏప్రిల్ (23) :** తెలంగాణ రాష్ట్ర విద్యశాఖ పాఠశాల లకు శుక్రవారం నుండి సెలవులు ప్రకటించింది. ఈమేరకు విద్యర్థులకు 2026 సవత్సరానికీ సంబదిత చదువుల మార్కుల వివరాల ప్రోగ్రెస్ కార్డులు అందచేశారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని గోదూర్,తిమ్మపూర్, తిమ్మపూర్ తండ,యామపూర్, వేములకుర్తి, బర్ధిపూర్, ములరాంపూర్,ఎర్దండి, కోమటికొండాపూర్, వర్షకొండ, డబ్బ, ఇబ్రహీంపట్నం, అమ్మకపేట్, ఎర్రాపూర్, కేశాపూర్, కోజన్ కోత్తూర్ గ్రామలోని ప్రభుత్వ పాఠశాలల్లో తల్లి తండ్రుల సమావేశం నిర్వహించి పాఠశాల లో చదువుకున్న వారి తరగతి ఉత్తీర్ణత మార్కుల ప్రోగ్రెస్ కార్డులు అందచేశారు పాఠశాల ప్రభుత్వం అందచేస్తున్న వసతులు గురించి వివరించారు. పాఠశాల జున్ రెండవ వారం లో పారభం అవుతయనీ ఉపాధ్యాయులు పెర్కొన్నారు.ఈ కార్యక్రమం లో అయా గ్రామల నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మండల బిజెపి కార్యవర్గం ఏర్పాటు

**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఏప్రిల్ 23 :** జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండల బిజెపి అధ్యక్షుడు బండ నర్సింహారెడ్డి నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా బాల్యం రాజు, తల్లపల్లి వెంకట్ రావు, .కడకుట్ల శోభన్, పులి తిరుపతి గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా బైరి హరీష్, మనుపాటి శేఖర్, కోశాధికారిగా ఇట్టవేణి మహేందర్, కార్యదర్శులుగా బొల్లారపు శంకర్, గుడి రాజశేఖర్ రెడ్డి, మిర్యాల గంగవర్ధన్ రెడ్డి, మండల అనూష రెడ్డి, మోర్చాల అధ్యక్షులుగా బీజేవైఎం మండల అధ్యక్షులు గోనేపెల్లి ప్రశాంత్ గౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రేకులపల్లి తిరుపతి రెడ్డి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అంకం పద్మ, దళితమోర్చా మండల అధ్యక్షులు తాండ్రయాలా బాబు, ఓబీసీమోర్చా మండల అధ్యక్షులు మాచాల భూమేష్,మండల కార్యవర్గ సభ్యులు 32 మందిని నియమించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బండ నరసింహా రెడ్డి మాట్లాడుతూనూతన కార్యవర్గం సమన్వయంతో పనిచేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

# జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం

**-మృతురాలి బంగారు కమ్మలు మాయం...?**
**-బంగారు కమ్మలు ఇవ్వాలని బాధితుల ఆందోళన**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 23 :** జగిత్యాలలోని ప్రభుత్వ క్రిటికల్ కేర్ ఆసుపత్రిలో దారుణం జరిగింది. మృతురాలి బంగారు చెవి కమ్మలు ఆసుపత్రి సిబ్బంది మాయం చేశారని భాధితులు ఆరోపించారు. గురువారం ఆసుపత్రిలో బంగారు కమ్మలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బాధితులు ఆందోళన చేయగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. జగిత్యాల పట్టణ పోలీసులు రంగప్రవేశం చేసి బాధితులతో మాట్లాడారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లికి చెందిన వృద్ధురాలు అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం జగిత్యాల ప్రభుత్వ క్రిటికల్ కేర్ ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారు. చికిత్స పొందుతూ వృద్ధురాలు గురువారం మృతి చెందగా కుటుంబ సభ్యులు అంబులెన్స్ లో మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్లారు. మృతురాలికి చెందిన బంగారు చెవి కమ్మలు కనపడక పోవడంతో బాధితులు జగిత్యాల ఆసుపత్రికి చేరుకుని బంగారం ఆసుపత్రికి చెందిన సిబ్బంది మాయంచేశారని ఆరోపించారు. ఆసుపత్రికి చెందిన ఇద్దరు మహిళా సిబ్బంది బంగారు కమ్మలు మాయం చేశారని ఆరోపిస్తూ ఆసుపత్రిలో ఆందోళన చేశారు. తమ బంగారం ఇప్పించాలని బాధితులు డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగడంతో పోలీసులు అక్కడికి చేరుకుని విచారించారు. ఆసుపత్రి అధికారులు, సిబ్బంది, బాధితులతో పోలీసులు మాట్లాడి ఆందోళనను విరమింపజేశారు.

# ఆపదలో ఆదుకున్న మంత్రి అడ్లూరి

**-సంతోషం వ్యక్తం చేసిన దివ్యాంగురాలు శిరీష**

**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 23 :** కష్టాల్లో ఉన్న అన్న అని ఆదుకోవాలని ఆశ్రయిస్తే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్కూటీ ఇచ్చి ఆదుకున్నారని దివ్యాంగురాలు శిరీష సంతోషం వ్యక్తం చేసింది. వివరాల్లోకి వెళ్లితే.. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నామపూర్ గ్రామానికి చెందిన జొన్నల శిరీష దివ్యాంగురాలు కాగా,కుటుంబ పోషణ కోసం హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ కంపెనీలో శిరీష × ఉద్యోగం చేస్తుంది. ఉద్యోగానికి నిత్యం వెళ్ళుతున్న శిరీషకు హైదరాబాద్ మహానగరంలో ప్రయాణం చేయడం కష్టంగా మారింది. నేపథ్యంలో తనకు ప్రభుత్వం ద్వారా సహాయం అందించాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని ఇటీ వల ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి కష్టాలు చెప్పుకోవడంతో చలించిన పోయిన మంత్రి లక్ష్మణ్ కుమార్ శిరీషకు తన శాఖ ద్వారా స్కూటీని అందించాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో గురువారం ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శిరీష కు స్కూటీ అందజేశారు. స్కూటీ అందు కున్న శిరీష ఆనందం వ్యక్తం చేసింది. ఆపదలో ఉన్న అన్న అని మంత్రి లక్ష్మణ్ కుమార్ను కలవగానే తన కష్టాన్ని అర్థం



చేసుకొని స్కూటీని అందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్కు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు శిరీష ధన్యావాదాలు తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**చురకలు విలేకరి, మల్యాల, ఏప్రిల్ 23 :** మల్యాల మండలం మనాల గ్రామంలో తక్కళ్లపల్లి పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తో కలిసి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని,గడిచిన రెండు సంవత్సరాలలో లక్ష కోట్ల రూపాయలు రైతు సంక్షేమం కోసం రైతు భరోసాతో రైతుల



కోసం ఖర్చు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్గౌడ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మిట్టీ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి,మానాల, ముత్యంపేట, సర్వాపూర్, గుడిపేట, తాటిపల్లి సర్పంచులు పాపారావు,దారం అదిరెడ్డి, జంగిలి హనుమంతు,ఇట్టిరెడ్డి సీత అంజిరెడ్డి, మెట్పల్లి లత,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క అనిల్, మ్యాక లక్ష్మణ్,ఉప సర్పంచ్ తిరుపతి, మరాటి బుచ్చిరెడ్డి,శంకరగౌడ్, ముత్తయ్య,గంగాధర్, శ్రావణ్ కుమార్, పిఏసిఎస్ సీఈఓ మనోజ్ కుమార్, ఏఈవో మంజుల పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలు జలసమాధి

**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఏప్రిల్ 23 :** కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలు జలసమాధి అయ్యాయని మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ పార్టీ అసత్యప్రచారం చేస్తుందని, హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు లాంటిదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మేడిగడ్డ బ్యారెజిని మరమ్మత్తు చేసి వినియోగంలోకి తీసుకరావాలన్నారు. అనంతరం మాజీ సీఎం కేసిఆర్ శోభ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా నాయకులు కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కొత్తూరి స్వామి, మండల యువజన అధ్యక్షులు గడ్డం లక్ష్మా రెడ్డి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అబ్దుల్ షుకుర్, మాజీ రైతుబంధు అధ్యక్షులు అంకం రాజేశం, మాజీ ఎంపీటీసీ సభ్యులు సురుగు శ్రీనివాస్, మాజీ సింగిల్ విండో చైర్మన్ పోలు



రాజేందర్, మాజీ సర్పంచ్ మల్యాల మహిపాల్, కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు చెల్లా లక్ష్మణ్, హిమ్మత్రావ్ పేట గ్రామ శాఖ అధ్యక్షులు ఆకునూరి మల్లయ్య, రాచకొండ చంద్రమోహన్ నేరెళ్ల రాజయ్య, రామంచ లక్ష్మణ్, మోహన్, గణేష్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ



**చురకలు విలేకరి,బీర్పూర్,ఏప్రిల్ 23 :** బీర్పూర్ మండల చిత్రవేణిగూడెం సర్పంచ్ చిక్రం మారుతి, తాళ్ల ధర్మారం మాజీ సర్పంచ్ మహిపాల్రెడ్డి, కోల్వాయి గ్రామ నాయకుడు రామకిస్టు గంగాధర్ బుధవారం రాత్రి కొల్వాయి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. వీరిని గురువారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు.

## జిల్లా కలెక్టర్ను కలిసిన అదనపు ఎస్పీ



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, ఏప్రిల్ 23 :** జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన చేతన్ నితిన్ గురువారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ చేతన్ నితిన్ కలెక్టర్ బి.సత్యప్రసాద్ కు పుష్పగుచ్ఛం అందించారు.

## పలువురు ఇన్స్పెక్టర్ల బదిలీ



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,ఏప్రిల్ 23 :** మల్టీజోన్ వన్ పరిధిలో పనిచేస్తున్న ముగ్గురు ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఐజిపి చంద్రశే ఖర్ రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మికుంట రూరల్ సిఐగా పనిచేస్తున్న కే.లక్ష్మీనారాయణను జగిత్యాల జిల్లా కోరుట్ల సర్కిల్ కు, కోరుట్లలో పనిచేస్తున్న డి. సురేష్ బాబును మెట్పల్లి సర్కిల్ కు, మెట్పల్లిలో పనిచేస్తున్న వి.అనిల్ కుమార్ ను ఐజి కార్యాలయానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కోరుట్ల సీఐగా బదిలీ అయిన కె.లక్ష్మీనారాయణ గతంలో జగిత్యాల జిల్లా ఎస్ఐగా బాధ్యతలు నిర్వర్తించారు.

## ఎమ్మెల్యేను కలిసిన వైశ్యసంఘ నాయకులు



**చురకలు విలేకరి,జగిత్యాల,ఏప్రిల్ 23 :** తెలంగాణ ప్రభుత్వం వాసవిమాత జయంతిని అధికారం నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం పట్టణ ఆర్యవైశ్య సంఘ నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి, ఎమ్మెల్యే డా.సంజయ్ను శాలువతో సన్మానించి వాసవిమాత చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు నవీన్, నాయకులు గట్టు సతీష్, మాజీ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బోడ్ల జగదీష్, కోశాధికారి శ్రీనివాస్,ఆలయ చైర్మెన్ రాజేందర్,చంద్రకాంత్,సతీష్,కోటగిరి సంజయ్,చందు తదితరులు పాల్గొన్నారు.

# మలయాశ్రీ జై శెట్టి రమణయ్యలు మృతి తీరని లోటు

## -మలయశ్రీ జై శెట్టి రమణయ్యలకు ఘన నివాళులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 23 :** రెండు నెలల కాలంలో సమాజం ఇద్దరు గొప్ప వ్యక్తులను కరీంనగర్ జిల్లా సాహిత్య చరిత్ర పరిశోధకులు మలయశ్రీ, కరీంనగర్ జిల్లా చరిత్ర పరిశోధకులు జైశెట్టి రమణయ్యలు పరమపదించడం సాహిత్య మరియు చరిత్రలకు తీరని లోటని తెలంగాణ వివేక రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ వాసవేణి పర్శరాములు అన్నారు. 2026 ఏప్రిల్ 23రోజున ఎల్లారెడ్డిపేటలో తెలంగాణ వివేక రచయితల సంఘం ఆధ్వర్యంలో వారి ఫోటోలకు పూలమాలలు వేసి నివాళులు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ వివేక రచయితల సంఘం అధ్యక్షులు డా. వాసరవేణి పర్శరాములు మాట్లాడుతూ మలయశ్రీ 1940లో కరీంనగర్ జిల్లా చెంజర్లలో పుట్టారని, కష్టపడి ఉన్నత విద్యావంతుడిగా ఎదిగి లెక్చరర్‌గా బోధన చేశారని, శాంతి పథం,మానవగీతి,సత్య సూక్తం, రంగుల పిట్టలు ఐరేణికుండలు చుక్కల లోకం మొదలగు పుస్తకాలు రచించారని, కరీంనగర్ జిల్లా తెలుగు సాహిత్య చరిత్ర అంశంపై పరిశోధన చేసి పుస్తకం వెలువరించారని, 2026 ఏప్రిల్ 10న పరమ పరమపదించారని ఆయన మరణం తీరనిలోటు అన్నారు. అదేవిధంగా జైశెట్టి రమణయ్య 1939లో జగిత్యాలలో జన్మించారని, అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేశారని, చరిత్ర పై పరిశోధనలుచేసి అనేక చరిత్ర పుస్తకాలను రచించారని, "కరీంనగర్ జిల్లాచరిత్ర" పై పరిశోధన చేసి పుస్తకం వెలువరించారని, 1996 లో పదవి విరమణ పొందారని, 2026 మార్చి 27నపరమపదించాలని అన్నారు ఇద్దరు మహనీయులు మరణించడం తీరని లోటు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నివాళి కార్యక్రమంలో తెవిరసం అధ్యక్షులు డా.వాసరవేణి పర్శరాములు, జిల్లా కార్యదర్శి దుంపెన రమేష్, గజభీంకార్ అజయ్,యాసరేణి రాజు, నక్క సాయి చరణ్,డి.నాగరాజు, దుంపెన హరికన్న తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో భగీరథ జయంతి వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి) ఏప్రిల్ 23 :** ఘనంగా శ్రీ శ్రీ శ్రీ భగీరథ జయంతి వేడుకలు నిర్వహించిన జిల్లా యంత్రాంగం పెద్దపెల్లి జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియం లో శ్రీశ్రీశ్రీ మహర్షి భగీరథ జయంతి వేడుకలను అదనపు జిల్లా కలెక్టర్ దాసరి వేణు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ శ్రీ మహర్షి భగీరథ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం జరిగింది బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి రవీందర్ మరియు జిల్లా యంత్రాంగం పాల్గొన్న ఈ కార్యక్రమం లో జిల్లా సగర సంఘం అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్ అదేవిధంగా జిల్లా సగర సంఘం ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ జ్యోతి ప్రజ్వలన చేసి భగీరథ మహర్షికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు జిల్లా కలెక్టర్ దాసరి వేణు మాట్లాడుతూ సూర్యవంశానికి చెందిన సగర కులస్తులు రాజవంశీయులని సగర చక్రవర్తి అనే రాజు వంశస్థులుగా సగరులు కీర్తింపబడినారని కాలక్రమ మైన కొన్ని వందల సంవత్సరాల తర్వాత సగరులు రాజకీయంగా ఆర్థికంగా వెనుకబడి జీవన విధానంలో కూలీలుగా భావన నిర్మాణ కార్మికులుగా జీవనం సాగిస్తున్నారని వీరికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత నందిస్తుందని సగర సంగం పిల్లలు చదువుల పట్ల శ్రద్ధ చూపి ఉన్నతమైన ఉద్యోగాలను పొందాలని రాజకీయ ఆర్థిక స్వాలంబన జరగాలంటే ఉన్నతమైన విద్యలను అభ్యసించాలని ఆయన అన్నారు ఇట్టి కార్యక్రమంలో సగర సంగం జిల్లా అధ్యక్షులు మార్పు లక్ష్మణ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ కోశాధికారి దేవుని తిరుపతి ఉపాధ్యక్షులు యంజాల సహానందం మరియు కాంట్రాక్టర్లు సంఘం నాయకులు సగర సంగం గ్రామ అధ్యక్షులు గాండ్ల సదయ్య రేవల్లి శంకర్ కిష్టయ్య కుమారస్వామి కనుకుల సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పుట్ట మధు వ్యాఖ్యలపై భగ్గుమన్న కాంగ్రెస్ నాయకులు




**చురకలు ప్రతినిధి, మంథని, ఏప్రిల్ 23 :** మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు పై చేసిన వ్యాఖ్యల పట్ల కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సేగ్గం రాజేశ్ భగ్గుమన్నారు. గురువారం మంథని పట్టణం ప్రెస్‌క్లబ్‌లో కాంగ్రెస్ నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్, నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఇటీవల చేస్తున్న వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని పేర్కొన్నారు. అధికారం దూరమై మతి తప్పి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులను అనుచిత పదజాలంతో సంబోధించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని మండిపడ్డారు. గౌరవం అనేది ఇచ్చి పుచ్చుకునే విధంగా ఉండాలని, ప్రజాప్రతినిధులు అహంకార ధోరణితో మాట్లాడటం సరికాదని హెచ్చరించారు. తెలంగాణ రాజకీయాల్లో గతంలో కూడా అనుచిత భాష వాడటం మంచిది కాదని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఘోర పరాజయం చెందిన తర్వాత టీఆర్ఎస్ పార్టీ వైఫల్యంతో మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ప్రజల్లో మంత్రి శ్రీధర్ బాబు,శీనుబాబులకు వస్తున్న ఆదరణను చూసి జీర్ణించుకోలేక అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల అభి వృద్ధి కోసం పనిచేయకుండా విమర్శలు చేయడం సరికాదని సూచించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలోనే మంత్రి శ్రీధర్‌బాబు ఈ ప్రాంత అభివృద్ధికి పలుకీలక కార్యక్రమాలు తీసుకువచ్చారని, ముఖ్యంగా విద్యా రంగంలో కళాశాలల స్థాపనకు ఆయన చేసిన కృషి విశేషమని తెలిపారు. విద్య తోనే ప్రాంతం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కీలక పాత్ర పోషించిందని, సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తర్వాతే రాష్ట్ర అభివృద్ధికి మార్గం సుగమమైందని అన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పుట్ట మధు దత్తత తీసుకున్న గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరిగిందో ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని వారు పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలంలో నిర్మించిన కొన్ని ప్రాజెక్టులు,చెక్‌డ్యాములు గాలి, వర్షాలకు దెబ్బతిన్నాయని విమర్శిస్తూ ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని,అభివృద్ధి పనులను కొనసాగి స్తామని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ వోద్నల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహిందర్ రెడ్డి, అరెంద గ్రామ శాఖ అధ్యక్షుడు ఉట్ల అనిల్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యదర్శి పేరవేణి లింగయ్య యాదవ్, బ్లాక్ అధికార ప్రతినిధి వేల్పుల రాజు, కౌన్సిలర్‌లు యల్లంకి వంశీ, నాయకులు సమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు,నాగుల రాజయ్య, సంగెం గట్టయ్య ఈసంపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దొరగొర్ల శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, గొల్లపల్లి శ్రీనివాస్, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లనిర్మాణాలు పూర్తి చేయాలి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 23 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేరా బేగం గురువారం తెలిపారు ఈ సందర్భంగా నారాయణపూర్ అల్మాస్పూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవాలను సర్పంచ్ లు దొమ్మాటి నర్సయ్య నాగెల్లి వెంకటరెడ్డి లతో కలిసి ఇండ్ల ప్రారంభోత్సవాలు చేశారు. మండలంలో 511 ఇండ్లు వివిధ దశలలో నిర్మాణాలు కొనసాగుతున్నాయన్నారు ఇప్పటికే సుమారు 90 మంది లబ్ధిదారులు వారి ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకొని ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందన్నారు ఇంకా త్వరితగతిన నిర్మాణాలు పూర్తయితే రెండవ విడత మే నెలలో ఇండ్లు మంజూరు కావడం జరుగుతుందన్నారు ప్రభుత్వం కల్పించిన వెసులుబాటును లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఇందిరమ్మ ఇండ్ల ఫైనల్ బిల్లులను తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి రాజన్నపేట సర్పంచ్ కల్లూరు బాపురెడ్డి ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి అల్మాస్పూర్ ఉప సర్పంచ్ కొరివి అనిల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మెండే శ్రీనివాస్ చెట్టుపల్లి బాలయ్య గంట లక్ష్మి. నాయకులు జిల్లా కార్యదర్శి గిరిధర్ రెడ్డి షేక్ గౌస్ గంట బుచ్చగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంకే రైడర్స్ జట్టు విజయం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 23 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలో జరుగుతున్న కేపీఎల్ క్రికెట్ పోటీల్లో ఎంకే రైడర్స్ జట్టు విజయం సాధించింది. ఎం కె రైడర్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. మొదటగా బ్యాటింగ్ చేసిన రామన్న సూపర్ కింగ్స్ 8 వికెట్ల నష్టానికి 86 రన్స్ చేసింది. రాజబాబు 40 పరుగులు, సురేష్ 8, మేడగొని సాయి 7, పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన ఎం కె రైడర్స్ ఆరు బాల్స్ మిగిలి ఉండగానే విజయం సాధించింది. ఇందులో ఇమ్రాన్ షేక్ 53 రన్స్,రాఖి ఏడిబి18, మహేష్ 9 పరుగులు,చేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఇమ్రాన్ షేక్ ఎంపికయ్యారు. ఎంకే రైడర్ యజమాని మెహరాజ్ ఖాన్‌కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎం.కె రైడర్స్ బౌలర్ మహేష్ 14 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టారు .మల్యాల నరేష్ ఒక్క ఓవర్ వేసి రెండు వికెట్లు తీసి నాలుగుపరుగులు ఇచ్చాడు.

# శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ఎన్నిక



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 23 :** వీణవంక మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలోనీ శ్రీ సీతారామాంజనేయ ఆలయం అభివృద్ధి ఆలయ అభివృద్ధి నూతన కమిటీని అధ్యక్షులుగా రాజోజుల అరుణ,ఉపాధ్యక్షులుగా మేకల వేణు గోపాల్ రెడ్డి, శనిగరపు శ్రీకాంత్, కొలిపాక రామస్వామి,కార్యదర్శి గా బండారి రవి పటేల్,ప్రచార కార్యదర్శిగా మేకల కొండల్ రెడ్డి,ముద్దసాని శ్రీనివాస్, కోశాధికారిగా మోరె శ్రీనివాస్,గౌరవ అధ్యక్షులుగా సంది సమ్మిరెడ్డి, మందాటి లక్ష్మారెడ్డి లను ఎన్నుకున్నారు. అధ్యక్షులు మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ కొలిపాక రజిత, ఉపసర్పంచ్ అర్సం శ్రీనివాస్ గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అసత్యపు ఆరోపణలు

## -పుట్ట మధుపై కాంగ్రెస్ నాయకుల ధ్వజం




**చురకలు ప్రతినిధి, మంథని, ఏప్రిల్ 23 :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, సింగిల్ మాజీ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్,ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం తీవ్రస్థాయి లో మండిపడ్డారు.గురువారం మంథని పట్టణం ప్రెస్క్లబ్‌లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు పైన అనుచిత వాక్యాలు మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేకనే అసత్య ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఉనికి చాటుకోవాలననే ఉద్దేశంతోనే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబును ఏకవచనంతో మర్యాదగా మాట్లాడినందుకు దానిమీద మేము చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ వల్ల శ్రీధర్ బాబు మంత్రి అయ్యారు పేర్కొనడం విడ్డూరంగా ఉందని తెలిపారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఆశీస్సులతో తెలంగాణ వచ్చిన సంగతి మర్చిపోవద్దని వారు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు కీలకంగా ప్రభుత్వానికి క్రియాశీలకంగా సలహాలు ఇస్తున్నాడు అని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు పైన అనుచిత వాక్యాలు మానుకోవాలని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోలు శివ, కాసిపేట బాపు, బూడిద శంకర్, తోకల మల్లేష, రాకేష్, శ్రీకాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే ప్రొటెక్షన్ ఆఫ్ లీగల్ రైట్స్ అండ్ హ్యూమన్ రైట్స్ స్టేట్

# డిప్యూటీ చైర్మెన్‌గా మహమ్మద్ లాలా నియామకం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 23 :** రాజన్న సిరిసిల్ల జిల్లా సివిల్ లీగల్ ప్రొటెక్షన్ సర్వీస్ జిల్లా చైర్మన్ గా మొదటగా బాధ్యతలు స్వీకరించి మరోసారి ప్రమోషన్ పొంది ఆర్కే ప్రొటెక్షన్ ఆఫ్ లీగల్ రైట్స్ అండ్ హ్యూమన్ రైట్స్ స్టేట్ డిప్యూటీ చైర్మెన్ గా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ లాల ని నియమిస్తున్నట్లు ఆర్కే ప్రొటెక్షన్ ఆఫ్ లీగల్ అండ్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫౌండర్ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ నియామకం 2026మే నెల నుండి 2029 ఏప్రిల్ వరకు చెల్లుబాటు అవుతుందని పేర్కొన్నారు.మహమ్మద్‌లాల గతంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టి ఆపద లో ఉన్నవారికి నేను ఉన్నానని భరోసా ఇచ్చి వారిని ఆదుకున్నారు మండల కేంద్రంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి పలువురి అభినందనలు పొందారు సివిల్ లీగల్ చైర్మన్ జిల్లా చైర్మన్గా ఎదిగి ఇప్పుడు స్టేట్ డిప్యూటీ చైర్మన్‌గా పదవి బాధ్యత లు తీసుకున్న సందర్భంగా ఏఎంసి చైర్మన్ షేక్ సభేరా బేగంగౌస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోమ్మాటి నరసయ్య సీనియర్ జర్నలిస్ట్ బండారి బాల్రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు గుర్రాల రాజురెడ్డి పలువురు అధికారులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు, మిత్రులు మహమ్మద్ లాలకి అభినందనలు తెలిపారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 23 :** కన్నాలలో వరి ధాన్య కొనుగోలు సెంటర్ ను ప్రారంభించిన సర్పంచ్ గుడిసే గట్టయ్య యాదవ్ ప్రారంభించారు.మంథని మండలంలోని కన్నాలగ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ఈ సందర్భంగా గుడిసె గట్టయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతుల బాగు కోసం అహర్నిశలు కృషి చేస్తుందని రైతు భరోసా సన్న వరి ధాన్యానికి బోనస్ ఇస్తూ వ్యవసాయాన్ని పండగగా మార్చిందని చెప్పారు నాణ్యమైన వరి ధాన్యాన్ని మార్కెట్ కు తరలించి ప్రభుత్వం అందిచే మద్దతు ధర పొందాలని 17% మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని తూకం వేసి వెంటనే మిల్లులకు తరలించాలని చెప్పారు వేసవి ఎండల దృష్ట్యా ఎండ తీవ్రతకు గురికాకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ ముస్కుల ప్రశాంత్ రెడ్డి కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోయిల రాజయ్య ఉప సర్పంచ్ గాదె దివ్య సంజీవరెడ్డి వార్డు సభ్యురాలు కావటి రజిత రైతు నాయకులు రమేష్ రెడ్డి పాపిరెడ్డి రమణారెడ్డి సీఈవో మామిడాల అశోక్ కుమార్ స్టాఫ్ అసిస్టెంట్ నరేష్ సెంటర్ ఇన్చార్జ్ హమాలీ కార్మికులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల హక్కులపై పోరాటం చేస్తాం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 23 :** టిఎస్ఆర్ టిసి కార్మికుల హక్కులపై జేఏసీతో కలిసి పోరాటం చేస్తామని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు.మంథని డిపో జేఏసీ ఆధ్వర్యం లో సమ్మె ఉధృతంగా,2వరోజు విజయవంతం అయినది.కార్మికు లందరూ డిపో వద్దకు చేరుకొని, హమారే మంగే నై దియేతో బస్సు క పయ్య నై చాలేగా అని నినాదాలు చేస్తూ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిరసిస్తూ ప్రభుత్వ మొండివైఖరినీ ఎండగట్టారు. ఇట్టి 2వరోజు సమ్మెకి మద్దతుగా టిఆర్ఎస్ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మరియు భూపాలపల్లి మాజీ జడ్పీటీసీ జక్కుశ్రీహర్షిని హాజరయ్యారు .ఆర్టీసీ కార్మికుల సమంజసమైన హక్కులను వెంటనే ప్రభుత్వం నెరవేర్చాలని సమ్మె వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగు తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు శంకర్ గౌడ్ .రాజ్ గౌడ్ కౌన్సిలర్ మరియు తగరం శంకర్ లాల్.మంథని లక్ష్మణ్. మిరియాల ప్రసాదరావు.తిరుపతి. అత్తే చంద్రమౌళి .శంకేశి రవీందర్ మరియు జేఏసీ చైర్మన్ కేకే రెడ్డి, వైస్ చైర్మన్ ఐలయ్య ,వైస్ చైర్మన్ ఖాదర్ , కన్వీనర్ గంధం రమేష్ కన్వీనర్లు ఖుతుబుద్దీన్, జనార్దన్,సదయ్య,పోచయ్య,జేడీనాయక్, గోపాల్.మహిళా కార్యదర్శి ఇంతియాజ్ బేగం కార్మికులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు ఎంపికైన జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 23 :** పెద్దపల్లి అమర్చంద్ కళ్యాణ మండపంలో ఈనెల 22న నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్ 7 మరియు అండర్ 11 చదరంగం పోటీలలో కరీంనగర్ చెందిన జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు అండర్ 7 బాలికల విభాగంలో ఎం సాన్విత, కే అద్వైత, ఎన్ సాన్విత, బాలుర విభాగంలో శ్రీ హన్సిత్, కే శ్రేయాన్స్,ఏ శ్రేయన్స్, అండర్ 11 బాలికల విభాగంలో ఎస్ నేహిత, జి తన్వి,లక్ష్మీ నందిని,అండర్ 11 బాలుర విభాగంలోఎన్ అశ్విన్,జటిన్ సిద్ధార్థ,సహర్ష్,రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.ఎంపికైన క్రీడాకారులను గురువారం జ్యోతి నగర్ లోని జీనియస్ చెస్ అకాడమీలో వ్యవస్థాపక అధ్యక్షులు కంకటి కనకయ్య అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26 హైదరాబాదులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్, జీనియస్ చెస్ అకాడమీ కో డైరెక్టర్ కంకటి సుజన్ కుమార్, కరీంనగర్ డిస్ట్రిక్ట్ డెమొక్రటిక్ చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి తాటిపల్లి సతీష్ బాబు అకాడమీ కోచ్‌లు అభిరామ్, రేవిక్, స్వాతి, శ్రీనిజ,చదరంగం క్రీడాకారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొత్త అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)గా శ్రీనివాస్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 23 :** కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)గా డి. శ్రీనివాస్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు రేరాలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఆయనను ఇటీవల కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ గా నియమించింది.ఈ నేపథ్యంలో గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను ఆయన మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా జిల్లాలోని రెవెన్యూ పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలపై పలు అంశాలు చర్చించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కె. మహేశ్వర్‌తో పాటు పలువురు రెవెన్యూ అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు శ్రీనివాస్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో సుధాకర్, కరీంనగర్ అర్బన్ తహసిల్దార్ నరేందర్, రాజేష్, కాళీచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అదనపు ఎస్పీగా చేతన్ నితిన్ బాధ్యతలు స్వీకరణ




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 23 :** జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ గా గురువారంచేతన్ నితిన్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. చేతన్ నితిన్ ఐపిఎస్ 2022 బ్యాచ్ కు చెందిన అధికారి కాగా, ఆయన గతంలో జనగామ ఏఎస్పిగా విధులు నిర్వర్తించారు.

# పాఠశాలలకు హాలీడేస్ విద్యార్థులకు జాలీడేస్

**-మండుతున్న ఎండలతో జర జాగ్రత్త**




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 23 :** రాష్ట్ర విద్యాశాఖ నేటి నుండి పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించడంతో వైద్య సంవత్సరం పరీక్షలు పూర్తిచేసుకొని ఉత్తీర్ణత సాధించి పై తరగతులకు వెళ్లే సందర్భంతోపాటు,సెలవులు రావడంతో సంతోషంతో ఇంటివద్ద జాలీగా కుటుంబ సభ్యులతో గడుపనున్నారు. ప్రతి రోజు ఉదయంపాఠశాలకు వెళ్లడం సాయంత్రంఇంటికివచ్చి విద్యాభ్యాసంతో పాటు, హోమ్ వర్క్ చేయడం హడావిడిగా గడిపే విద్యార్థులకు సెలవులు జాలీడేలుగా మారనున్నాయి. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో విద్యార్థులు ఆటపాట లకోసం స్నేహితులతో సరదాగా బహిరంగ ప్రదేశాలు గ్రౌండ్‌కు వెళుతుంటారు .ఇలాంటి సమయంలో ఎండదెబ్బతాకే అవకాశం ఉంది. ఉదయం 10 గం,నుండి సాయంత్రం 4 గం,ల వరకు పిల్లలు బయట తిరగడం తగ్గిస్తే మంచిది.డి హైడ్రేషన్‌కు గురికాకుండా దాహంకాకపోయినా కొద్దికొద్దిగా నీరు త్రాగుతూ ఉండాలి.లేతరంగు, వదులు గా ఉండే కాటన్ దుస్తులు ధరించాలి, పుచ్చ కాయ,ద్రాక్ష,దోసకాయ,మజ్జిగ నిమ్మరసం,కొబ్బరి నీరు వంటివి తీసుకోవాలి.అలసట ఉంటే చల్లటి ప్రదేశం లో విశ్రాంతి తీసుకోవాలి, ఎండ లోనుండి రాగానే వెంటనే చల్లని నీరు త్రాగరాదు.బయట దొరికే ఐస్ క్రీమ్,పానియాలకు దూరంగా ఉండాలి. చర్మంపై సన్ స్క్రీన్ లోషన్ వాడటం మంచిది.ముఖ్యంగా స్నేహితులతో కలిసి ఎండతాపానికి కాలువలు, చెరువులు, నదుల్లో పిల్లలు ఈత కొట్టేందుకు వెళుతూ ప్రమాదాలకు గురౌతున్న సందర్భాలున్నాయి.దీనితో పిల్లల విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి.పాఠశాల హాలీడేస్ లో విద్యార్థులు ఎండవేడిమి నుండి రక్షణ పొందేందుకు పై జాగ్రత్తలు పాటించి సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంటూ సంతోషంగా కుటుంబ సభ్యులతో గడపాలి. ముఖ్యంగా పిల్లలను ఎండతీవ్రతను దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.


# కోరుట్ల,మెట్‌పల్లి ఆర్టీసీ సమ్మెకు ఎమ్మెల్యే సంజయ్ మద్దతు



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్ 23 :** కోరుట్ల మెట్‌పల్లి పట్టణాల్లో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ తరపున కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు గురువారం కార్మికులను కలిసి వారి సమ్మెలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పూర్తిగా న్యాయమైనవేనని ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటాలు దాటుతున్నాయే గానీ చేతలు మాత్రం గడప కూడా దాటడం లేదని తీవ్రంగా విమర్శించారు బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసేందుకు జీవో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం అపాయింట్మెంట్ ఇస్తే ఆ ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా కార్మికుల సమస్యలపై కనీస స్పందన లేకపోవడం దురదృష్టకరమన్నారు జీవో గెజిట్ ఇచ్చి కూడా అపాయింట్మెంట్ ఇవ్వడానికి ముఖ్యమంత్రికి సమయం లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆరోపించిన ఆయన నిరసనలు వ్యక్తం చేస్తున్న కార్మికులపై కేసులు నమోదు చేయడం ధర్నా చేస్తున్న వారికి టెంట్లు కూడా ఏర్పాటు చేయనివ్వకపోవడం అన్యాయమని అన్నారు.ఆర్టీసీ కార్మికులకు 100 శాతం న్యాయం జరిగే వరకు తాను వారి పక్షాన పోరాటం కొనసాగిస్తానని ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ స్పష్టం చేశారు.

# డాక్టర్ దంపతులకు ఘనంగా వివాహ వార్షికోత్సవం

**-హనుమకొండలో సందడి చేసిన వేడుకలు**



**చురకలు ప్రతినిధి,హనుమకొండ ఏప్రిల్ 23 :** శ్రీరామోజు లక్ష్మి ప్రసన్న రోహిత్ దంపతుల ప్రధమ వివాహ వార్షికోత్సవ వేడుకలు హనుమకొండ లోని వారి స్వగృహంలో అత్యంత వైభవంగా, ఆత్మీయుల సమక్షంలో జరిగాయి. ప్రస్తుతం యూకేలోని లండన్ సెంట్రల్ సిటీలో వైద్య వృత్తిలో రాణిస్తున్న డాక్టర్ లక్ష్మి ప్రసన్న, తన భర్త రోహిత్‌తో కలిసి మొదటి ఏడాది వైవాహిక బంధాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కుటుంబ సభ్యులు ఈ వేడుకను నిర్వహించారు. ముఖ్య అతిథుల శుభాకాంక్షలుఈ వేడుకకు ఓడీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ గోల్కొండ సదానందం-లక్ష్మి దంపతులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. గురువారం రోజున జరిగిన ఈ కార్యక్రమంలో వారు స్వయంగా కేక్ కట్ చేసి, నూతన దంపతులకు ఆశీస్సులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... "లక్ష్మి ప్రసన్న - రోహిత్ దంపతులు అన్యోన్యంగా ఉంటూ, నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, ఆరోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని" ఆకాంక్షించారు.

**ప్రముఖుల సందేశాలు**

దూరతీరాల్లో ఉన్నప్పటికీ, ఈ యువ దంపతుల ఉన్నతిని కోరుతూ పలువురు ప్రముఖులు తమ సందేశాలను పంపారు. రాహుల్ ప్లేస్‌మెంట్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్), వెర్నజో గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ గోల్కొండ సజ్జన్ కుమార్" మాట్లాడుతూ వృత్తిపరంగా లండన్‌లో రాణిస్తూనే, కుటుంబ మూలాలను గౌరవించడం అభినందనీయం.ఈ దంపతుల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలి" అని ఆకాంక్షించారు. (గాంధీ హాస్పిటల్ - జనరల్ మెడిసిన్), రాహుల్ ప్లేస్‌మెంట్స్ మేనేజింగ్ పార్ట్నర్ గ్గోల్కొండ సాయి కుమార్" మాట్లాడుతూ వైద్య రంగంలో సేవలు అందిస్తున్న డాక్టర్ లక్ష్మి ప్రసన్న, రోహిత్ ల జోడీ ఆదర్శంగా నిలవాలి. వారి వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాల్లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.

**ఆత్మీయుల కోలాహలం**

హనుమకొండలోని నివాసం స్నేహితులు, బంధువుల రాకతో కళకళలాడింది. విదేశాల్లో ఉన్న దంపతులకు వీడియో కాల్ ద్వారా శుభాకాంక్షలు తెలుపుతూ కుటుంబ సభ్యులు పండుగ వాతావరణాన్ని తలపించారు. వారి ఉన్నత విద్యాభ్యాసం, విదేశాల్లో వారు సాధిస్తున్న విజయాల పట్ల ఆత్మీయులు గర్వం వ్యక్తం చేశారు.వార్షికోత్సవం సందర్భంగా స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్తలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. శ్రీరామోజు కుటుంబం గోల్కొండ కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,ఏప్రిల్ 23 :** తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ వ్యవసాయ మార్కెట్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత,మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య తదితరులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు, నాయకులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 23 :** జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు శోభల వివాహ వార్షికోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహిచారు. అనంతరం వెల్దుర్తి గ్రామంలోని గట్టు మల్లికార్జున స్వామి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అయిల్నేని ఆనంద్ రావు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ లు సదా శివరావు, మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్ గౌడ్, గొల్లపల్లి సర్పంచ్ ప్రకాష్, ఉప సర్పంచ్ సర్పంచ్ తిరుపతి, నాయకులు కొండల్ రెడ్డి, మహేష్, లింగన్న, హరీష్, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో పోషణ పక్వాడా



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఏప్రిల్ 23 :** కొడిమ్యాల మండలంలోని బొల్లం చెరువు గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ మల్యాల . ప్రాజెక్టు ఆధ్వర్యంలో గురువారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లం చెరువు గ్రామ సర్పంచ్ సామంతుల గంగవ్వ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు సరైన పోషకాహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమా మాట్లాడుతూ పిల్లలకి మొబైల్ వాడకం తగ్గించి, స్థానికంగా లభించే ఆట వస్తువులను ఉపయోగించాలని దీనివల్ల పిల్లల విజ్ఞానం పెరిగి అన్ని రకాల అభివృద్ధిలో జరుగుతాయని, రేడియేషన్ బారిన పడకుండా మెదడు అభివృద్ధి సక్రమంగా జరుగుతుందన్నారు. అనంతరం పిల్లల గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ దండవేణి దేవేంద్ర, అంగన్వాడి టీచర్ లత,వివోఏ లత,మహిళలు,చిన్నారులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌ను "చెత్తకుండీ"లా మారుస్తారా?

**-నాలుగు జిల్లాల చెత్తను ఇక్కడ ఎందుకు వేయాలి? పర్యావరణ నాశనం చేస్తారా?**

**-డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలి**

**-బిజెపి శాసనమండలి సభ్యులు అంజి రెడ్డి**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 23 :** హుజురాబాద్ మండలం సిర్సపల్లి శివారులో 125 ఎకరాలలో నాలుగు జిల్లాల చెత్తను డంపింగ్ చేయడానికి యార్డు ఏర్పాటు చేస్తే , చుట్టుపక్క గ్రామాలు, హుజురాబాద్ ప్రజలకు, ఈ ప్రాంత భవిష్యత్తుకు తీవ్ర ప్రమాదం వాటిల్లుతుందని, ఈ ప్రాంత భవిష్యత్తును బొంద పెడతారా? అని బిజెపి శాసనమండలి సభ్యులు అంజిరెడ్డి మండిపడ్డారు.బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ఆయన డంపింగ్‌యార్డ్ స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డంపింగ్ యార్డ్ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సరికాదని,ప్రజల అభీష్టానికి అనుగుణంగా పనిచేయాల్సిన ప్రభుత్వం వారి అభిప్రాయాలకు విరుద్ధంగా వ్యవహరించడం మంచి పద్ధతి కాదన్నారు. నాలుగు జిల్లాల చెత్తను తీసుకొచ్చి ఒక్క ప్రాంతంలో వేస్తే ఇక్కడి ప్రజల పరిస్థితి ఏమిటి?వాళ్లు ఎలా జీవిస్తారు..? వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతుల పరిస్థితి ఏమిటి..?అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్‌యార్డ్ ఏర్పాటు విషయంలో మొండిగా వ్యవహరించడం భావ్యం కాదన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయక పోయినా పర్వాలేదు..కానీ, కీడు, హాని తలపెట్టే కార్యక్రమాలు చేపట్టవద్దన్నారు. ప్రశాంతంగా ఉన్న హుజురాబాద్ ప్రాంతప్రజలనుబాధ పెడుతుందన్నారు. డంపింగ్‌యార్డ్ ఏర్పాటు చేస్తామనే ప్రకటన,నిర్ణయంతో హుజురాబాద్ ప్రాంతంలో నెల రోజులుగా గందరగోళ పరిస్థితులు వచ్చాయన్నారు.నెల రోజులుగా ప్రజలు ఆందోళలు నిరసన కార్యక్రమాలు,రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇంకా మొండి వైఖరి తోనే ఉండడం సరికాదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా మొండి వైఖరిని మార్చుకొని,డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని,డంపింగ్ యార్డ్ రద్దు ప్రకటన చేయాలన్నారు.విత్తన కేంద్రంగా ఉన్న ఈ హుజురాబాద్ ఏరియాలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం?అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో బిజెపి హుజురాబాద్‌పట్టణ,మండల అధ్యక్షులు ,తుర్పాటి రాజు,పారిపెల్లి కొండాల్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, ఇళ్ళంతకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, కౌన్సిలర్లు మొలుగురి సుమలత, పంజాల మనోజ్, దామెర అనూష, తూర్పాటి లక్ష్మీ దుర్గ, కొండ ప్రశాంతి, కందుగుల సర్పంచ్ ముప్పు మహేష్, బిజెపి సీనియర్ నాయకులు పైల్ల వెంకట్ రెడ్డి, గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్,నరాల రాజశేఖర్, తిప్పబతిని రాజు,యాంశాని శశిధర్,సబ్బని రమేష్,అనురాగ్, మంచికట్ల మురళీ,పడారి సుమన్, గంట సంపత్, కొలిపాక వెంకటేష్, ఇనుగొండ తిరుపతిరెడ్డి, వెంకట్రావు, బైరెడి సంపత్ రెడ్డి, సహదేవ్, క్యాస వెంకటేష్, ఎర్ర శ్రీదర్, నల్ల అజయ్, పద్దం విజయ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే "కవ్వంపల్లి"ని కలిసిన కాంగ్రెస్ యువనేత టేకుల శ్రావణ్



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 23 :** కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమితులైనయువనేత టేకుల శ్రావణ్ గురువారం మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. కవ్వంపల్లిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలలోకి తీసుకు వెళ్లాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి శ్రవణ్ కు దిశా నిర్దేశం చేశారు.కష్టపడి పని చేసే కార్యకర్తలను పార్టీ అధిష్టానం తప్పకుండా గుర్తిస్తుందని క్షేత్రస్థాయిలో బలంగా పనిచేయాలని ఆయన సూచించారు.యువ నాయకుడు వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావాలని సూచించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో పార్టీ బలంగా ఉందని,దీనికి యువత తోడైందని,ఇక ఎవరు కాంగ్రెస్ వేగాన్ని తట్టుకోలేరని ఆయన స్పష్టం చేశారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీకి అందరూ అండగా ఉంటారని, మండల పరిషత్ జిల్లా పరిషత్ ఎన్నికల్లో కష్టపడి పని చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల నరేష్, లంకదాసరి గంగరాజు, జడల శ్రీకాంత్,వంశీ పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల హక్కులపై పోరాటం చేస్తాం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 23 :** టి ఎస్ ఆర్ టి సి కార్మికుల హక్కులపై జేఏసీతో కలిసి పోరాటం చేస్తామని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు.మంథని డిపో జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె ఉధృతంగా, 2వ రోజు విజయవంతం అయినది.కార్మికులందరూ డిపో వద్దకు చేరుకొని, హమారే మంగే నై దియే తో బస్సు క పయ్య నై చాలేగా అని నినాదాలు చేస్తూ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిరసిస్తూ ప్రభుత్వ మొండివైఖరినీ ఎండగట్టారు.ఇట్టి 2 వ రోజు సమ్మెకి మద్దతు గా టిఆర్ఎస్ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్టమధుకర్ మరియు భూపాలపల్లి మాజీ జడ్పీటీసీ జక్కు శ్రీహర్షిని హాజరయ్యారు.ఆర్టీసీ కార్మికుల సమంజసమైన హక్కులను వెంటనే ప్రభుత్వం నెరవేర్చాలని సమ్మె వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు శంకర్ గౌడ్ .రాజ్ గౌడ్ కౌన్సిలర్ మరియు తగరం శంకర్ లాల్.మంథని లక్ష్మణ్.మిరియాల ప్రసాదరావు.తిరుపతి. అత్తే చంద్రమౌళి .శంకేశి రవీందర్ మరియు జేఏసీ చైర్మన్ కేకే రెడ్డి, వైస్ చైర్మన్ ఐలయ్య ,వైస్ చైర్మన్ ఖాదర్ , కన్వీనర్ గంధం రమేష్ కన్వినర్లు ఖుతుబుద్దీన్ ,జనార్దన్ , సదయ్య , పోచయ్య , జేడీ నాయక్ ,గోపాల్.మహిళా కార్యదర్శి ఇంతియాజ్ బేగం గారు ఇంకా భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# కల్వచర్లలో శ్రీసత్యసాయి ఆరాధనోత్సవాలు



**-101 నిమిషాల పాటు స్వామినామ కీర్తన భజన**

**-ఉమామహేశ్వర ఆలయంలో హనుమాన్ దీక్ష పరులకు అల్పాహార విందు**

**-కల్వచర్ల శ్రీ సత్య సాయి భజన మండలి కన్వీనర్ నూక రమేష్**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 23 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో శ్రీ సత్యసాయి ఆరాధనోత్స కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి.భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారు తన భౌతిక దేహాన్ని వదిలివేసి మహాసమాధి చెందిన ఏప్రిల్ 24 రోజును స్మరించుకుంటూ భక్తులు జరుపుకునే పవిత్రమైన వార్షిక కార్యక్రమం శ్రీ సత్య సాయి ఆరాధన ఉత్సవం రోజున బాబా బోధనలను, ప్రేమ, సేవ, సత్యం అనే సందేశాలను ఆచరిస్తూ, ఆయనకు కృతజ్ఞతలు తెలుపే ఈ ఆరాధన దినోత్సవం సందర్భంగా కల్వచర్ల సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో కలవచర్ల బస్టాండు వద్దగల సాయి నిలయంలో 101 నిమిషాల స్వామి నామ కీర్తన భజన కార్యక్రమం గురువారం సాయంత్రం ఆధ్యాత్మికంగా సాయి భక్తులు నిర్వహించారు.అనంతరం రామగిరి మండలం కల్వచర్ల ఉమా మహేశ్వర ఆలయంలోని హనుమాన్ దీక్షపరులకు అల్పాహార విందును ఏర్పాటు చేశారు.అలాగే శుక్రవారం ఉదయం ఓంకారంతో సుప్రభాతం, నగర సంకీర్తన మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటుపేదలకు నారాయణ సేవలో భాగంగా అమృత కలషాల పేరిట ఆహార వస్తువులు పంపిణి, వారసంతలో మజ్జిగ పంపిణి కార్యక్రమం నిర్వహిస్తు న్నామని కన్వీనర్ నూక రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కలవచర్ల శివరామకృష్ణ భజన మండలి, సత్య సాయి సేవాదళ్ సభ్యులు, సాయి భక్తులు పాల్గొన్నారు.

# గోదావరిఖని,మంథని డిపోలను సందర్శించిన డీసీపీ

**-శాంతి భద్రతలపై కట్టుదిట్టమైన చర్యలు : పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 23 :** తెలంగాణ రాష్ట్రంలో ఆర్‌టీసీ బంద్ పిలుపు నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని గోదావరిఖని, మంథని ఆర్‌టీసీ డిపోలను పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ఈరోజు పోలీస్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డిపోలలో పరిస్థితులను సమీక్షించి,ఆర్‌టీసీ ఉద్యోగులతో ప్రత్యక్షంగా మాట్లాడారు.డీసీపీ మాట్లాడుతూ సమ్మెను ప్రజాస్వామ్య పరమైన హక్కుగా గౌరవిస్తున్నప్పటికీ అది పూర్తిగా శాంతియుత వాతావరణంలోనే నిర్వహించుకోవాలని సూచించారు.బంద్ సమయంలో ఎటు వంటి ఉద్రిక్తతలు లేదా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ సహకరించాలని కోరారు.ఎవరైనా ఉద్దేశపూర్వకంగా అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించినా, ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగించినా, అధికారులపై దాడులకు పాల్పడినా అలాంటి వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .ఉద్యోగుల సమస్యలను శాంతియుతంగా వ్యక్తపరచాలని, చట్టాన్ని గౌరవిస్తూ ప్రవర్తించాలని సూచించారు.సమ్మె కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు.ప్రైవేట్ డ్రైవర్లు తాత్కాలికంగా విధుల్లో చేరినా,అలాగే ఆర్‌టీసీ డ్రైవర్లు తిరిగి డ్యూటీలో చేరినా వారికి ఎటు వంటి బెదిరింపులు లేకుండా పోలీస్ శాఖ తరఫున పూర్తి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు.డిపో పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లను స్వయం గా పరిశీలించిన డీసీపీ, విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.డిపో,బస్ స్టాండ్ పరిసరాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలపై వెంటనే స్పందించాలని సూచించారు.ఆర్‌టీసీ సిబ్బంది మరియు ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.బంద్ సందర్భంగా ప్రజలు శాంతి భద్రతలకు సహకరించాలని, వదంతుల ను నమ్మకూడదని,ఎటువంటి సమస్యలు గమనించిన వెంటనే పోలీస్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భనలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, మంథని సీఐ బి.రాజు, ఎస్సైరమేష్, ఆర్‌టీసీ డీఎంలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.